

చ్చేసరికి జీవన్ చల్లబడిపోయాడు.

''సరేలే! ఇంతకీ మీ అక్కేది?'' అన్నాడు గునిసిన ట్లుగా.

''లోపల వంట పనిలో వుంది. సరేగానీ ఇక నేవెళ తాను బావా. సెలవిప్పించండి'' అనడిగాడతను.

''అదేమిటి? ఈ రోజు వుండి రేపు వెళుదువు గానీ'' అన్నాడు జీవన్ కొద్దిగా కలవరపడుతూ.

అతను చిన్నగా నవ్వి ''వద్దులే బావా! అసలే కోపం మీద వున్నారు. ఇంకా నేనిక్కడే వుంటే నన్నేమైనా చేయగలరు?'' చురకంటించాడు అతను.

''భలేవాడివే. నేనేమయినా చేస్తే అది మీ అక్కనే గానీ నిన్నుకాదులే. భయపడకు'' రిటార్టిచ్చాడు జీవన్.

అతను గట్టిగా నవ్వి ''భద్రం బావా! మా అక్క అసలే ఏమీ తెలియని అమాయకురాలు. జాగ్రత్తగా హేండిల్ చేయ్'' సలహా ఇచ్చి ''ఏయ్! నీలిమా! వస్తానే'' అని పొలికేక ఇంట్లోకి వేసి సెలవు తీసుకుని వెళ్లిపోయాడతను.

జీవన్ తన బెడ్రూంలోకి వెళ్లి బట్టలు మార్చుకుని వంటింట్లోకి దారి తీసాడు.

కానీ వంటింట్లోకి వెళ్లి చూస్తే నీలిమ అక్కడలేదు.

''నీలిమా! ఎయ్ ఎక్కడున్నావ్?'' అనరిచాడు వంటింట్లోంచే.

''ఆ...ఆ...ఇక్కడున్నా'' అన్న పొలికేక బాత్రూం లోంచి వినిపించింది.

రెండు నిముషాలు గడిచాక నీలిమ బయటకి వచ్చింది. ఈలోగా తనూ అక్కడికి వచ్చాడు జీవన్.

భార్యను చూడగానే ప్రేమగా హత్తుకోవాలనుకు న్నాడు ఆమె ఊరికి వెళ్లినప్పుడు. తీరా భార్య ఎదురు పడేసరికి ఆ సంగతి అస్సలు గుర్తుకు రాలేదు. ఆమె ఎదురవగానే కనీసం 'బాగున్నావా?' అని కూడా అడక్కుండా ''ఏమిటోయ్! మీ వాళ్లను చూడగానే నీకు పెళ్లయిందన్న విషయం కూడా మరచిపోయావా?'' అనడిగాడు కంఠంలో కోపం ధ్వనిస్తుండగా.

నీలిమ తప్పు చేసినదాన్లా తలొంచుకుని ''అది కాదండీ. నానమ్మకు నేనంటే ప్రాణం. నేను వెళ్లకపో యుంటే నానమ్మ వుండేదికాదని అందరూ అన్నారు. ఏం చేయను చెప్పండి. వస్తానంటే నానమ్మ బెంగెట్టేసు కుంది. ఎలాగో బ్రతిమాలి బామాలి రావడానికి ఇన్నిరో జులు పట్టింది'' అంది అనునయంగా.

నిజానికి ఆమె వినయానికి, ఒద్దికకు ఇంకొకరెవ రైనా అయితే ''అయ్యో! అనవసరంగా కోప్పడ్డానే?'' అని నొచ్చుకుని ఆమెకు క్షమాపణ చెప్పేవారు. కానీ జీవన్ అలాంటి మనిషి కాదు. బ్రతిమాలేకొద్దీ రెచ్చి పోయే రకం. ఆమె బ్రతిమిలాట వృధా అయింది.

''అబ్బో! ఇంతోటి మనవరాలు ఇంకెవ్వరికీలేదు కాబోలు. ఈవిడగారు వెళితే ఆమె బ్రతుకుతుంది. లేక పోతే చస్తుంది. వెధవ సంతగోల. అసలు నిన్నని ఏం లాభం. నిన్ను చేసుకున్నందుకు నన్ను నేను అనుకో వాలి'' అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడసాగాడు.

నీలిమకి ఆయన విషయం ఈనాడు కొత్తకాదు. వింతాకాదు. అతన్నలా అరవనిస్తూనే తన పనిలో ముని గిపోయింది.

అతని మనసునిండా ఆలోచనలు- వికృతంగా, భయంకరంగా.

''ఛీ..ఛీ...ఏం మనిషో. భర్తమీద కాసింత ప్రేమ లేదు. అనురాగంలేదు. అసలు ఉండాల్సిన గౌరవం అసలు లేదు. తను కాబట్టి ఆమెతో నెగ్గుకు రాగలుగుతున్నాడుగానీ ఇంకె వ్వరూ ఆమెతో సవ్యంగా కాపురం చేయలేరు. తన మంచితనం, సౌమ్యం ఆమెకు చేతగానివిగా కనబడు తున్నాయి.''

అతని ఆలోచనలు సాగుతున్నాయి అంతులే కుండా. అలాగే మంచంమీద తూలాడు. చిన్న నిద్ర పట్టేసింది. ఆ నిద్దట్లో చల్లగా చెయ్యి తగిలింది. బద్ధ కంగా కళ్ళు తెరిచాడు. నీలిమ- వళ్లంతా నిమిరింది.

''జ్వరం వచ్చిందా?'' అడిగింది.

''లేదు. దిట్టంగా వున్నాను'' అన్నాడు కోపంగా.

''అయితే ఇదంతా కోపమే. వేడిగా మరిగిపోతోంది మీ వళ్ళు'' అన్నది మరింత ఆప్యాయంగా భర్తని దగ్గ రకు తీసుకున్న నీలిమ.

''ఇంకో నెలరోజులు ఉండు'' భార్యను గట్టిగా కౌగలించుకున్నాడు జీవన్.

''అదా సంగతి. అయితే మీ ఇష్టం'' అంటూ ఇద్దరి మధ్య అడ్డం పడుతున్న చీరను సున్నితంగా లాగిపారేసింది నీలిమ. జీవన్ క్షణకాలంలో స్వర్గసు ఖంలో తేలిపోయాడు.

భర్త ప్రేమని, అనురాగాన్ని తలుచుకుంటూ ''ఈ మనసింతే'' అనుకుంది నీలిమ.

★

**ధనరాజ జ్ఞానేశ్వర్**